# ప్రేమించడానికి సహాయం అడిగిన అతనికి ఆఖరికి తెలిసిన మోసం?

ఎం.వి సూర్యనారాయణ కథ

## హెల్ప్

సూర్నాణ ఆ రోజు రూం కొచ్చేసరికి, రూం అంతా ప్రశాంతంగా ఉంది. రోజూలాగా 'తొలి నే చేసిన' పాట ఈల మీద వినిపించడంలేదు. పోనీ ఆ ఈలపాటగాడు వంట చేస్తున్నాడా అంటే వేపుడు శబ్దంగానీ, మరే వాసనగానీ కుక్కరుకూతగానీ, అసలు ఏ చప్పుడూ లేదు— తొలి రాత్రి దంపతుల మధ్య విశ్శబ్దంలా ఉంది.

ప్రక్క గదిలో కెళ్లాడు. అక్కడ... సుబ్బుగాడు బోర్లాపడుకుని ఉన్నాడు. పరుపుచుట్టలాగ. ఏమైందబ్బా — మళ్ళీ ఏదో సుస్తీచేసి ఉంటుంది — ఖర్మ.

"సుబ్బూ, సుబ్బూ... ఏం రా మళ్ళీ ఏమైనా అయిందేంటిరా? అయిందంటే అవదూ మరీ, నోరుకట్టుకోరా అంటే ప్రాణం పోయినట్లు ఒకటే చచ్చిపోవడం.... మళ్ళీ డీసెంట్రీ పట్టుకుని..."

"నోర్ముయ్ అమమావపు జెష్ట వెధవా... బోర్లా పడుకుంటే డీసెంట్రీ ఏ నేంటి? మరో కారణం ఉండదా? ఇంచక్కా... బోర్లా పడుకుని... కళ్లు మూసుకుంటే ఎంత మధురంగా ఉంటుంది ఆ అనుభూతి! జానకీ నేనూ పార్కులో కబుర్లు చెప్పుకుంటున్నట్టు, సాయంత్రం ఆరున్నరైనట్టు, వాచ్‌మేన్ అందర్నీ బయటికి గెంటేసి మమ్మల్నిద్దర్నే ఆ ఏకాంతానికి ఒదిలేసినట్టు... నేను జానకిని..."

"ఏం, జానకి వాడి కూతురా?"

"షటప్... నే చెప్పేది ఎదురింటి



జానకి గురించి... వాళ్ళు ఎదురింట్లో దిగి వారం రోజులైంది. నీకు ఎంతసేపూ వంటపనీ, తిండీ, నిద్రా తప్పించి మరో పని ఉండేడిస్తేగా? నేనైతే ఇంచక్కా రోజూ జానకిని చూస్తూనే ఉన్నాను. ఆ అందాల్ని కడుపునిండా రోజూ తాగేస్తూనే ఉన్నాను. ఇవాళ ఆవిడ పిక్చర్ కెళ్లింది. నేనూ వెళ్లేమగాని టిక్కెట్లు దొరకలేదు."

"కొంపదీసి ప్రేమలాంటి..."

"ప్రేమ'లాంటి'దేంటీ? ప్రేమే. కొంప దియ్యడమేం? విక్షేపంలా ప్రేమించదలచుకున్నాను. ఇంక మా ప్రేమలో నిత్యకామెడీ. రొటీన్ మాటలు, డైలాగులు ఏం లేవు. ముక్కు మాటి వ్యవహారమే. ముక్కంటే గుర్తొచ్చింది. జానకి సూది ముక్కు ఎంత మజా..."

సూర్నాణ ముని అయ్యేడు (అవగా మౌనం గలవాడు).

"నాణా, చిన్న ఉపకారం చెయ్యరా... ఈ చిన్న ఉత్తరం తీసికెళ్లి జానకికి ఎలాగో అందించరా. ఈ ఉపకారమేగానీ సక్సెస్ అయితే రోజా సాయంత్రం మా ఇంటికొచ్చి కాఫీ తాగి పోదువుగాని."

నాణకి సరదావేసింది. ఈ వ్యవహారం చూస్తుంటే ప్రభాకరంగాడి లీలలు గుర్తొచ్చేయి. ప్రభాకరంగాడు లీల చేయిపట్టుకుని చెరుకు తోటలోకి తీసికెళ్ళినపుడు తమ మిత్రులందరికీ చెప్పేడు. అంతా వచ్చి గొడవ చేసేరు. లీలా వాళ్ళన్నకొడతానని తనని బెదిరించేడు. ఇలాంటివి మళ్ళీ మా తోటలో జరిగితే ఫమ్డాలెక్క దీసేస్తానని తమా బెదిరించేడు. ఇదంతా ఇంటరు ఫస్టియరు నాటి సంగతి. ఇప్పుడు లీలకీ ప్రభాకరానికీ పెళ్ళయిపోయింది.

* * *

"నా పేరు సూర్నాణండీ, మాది అసలు కిష్టారాయిపురవండీ, నాకు ఆంధ్రాబాంకులో పవండీ, సుబ్బుగాడని చెప్పి — మా కొలీగండీ. వాడికి బియ్యల్ చదుదామని ఒహాటే ముచ్చటండీ. మీరుగాని రోజుకో గంటసేపు వాడికి ప్రైవేటు చెప్తేవండీ..."

క్రిష్టారావుగారు నవ్వలేదు. తనకి తీరిక తక్కువని, ఉన్నా శ్రద్ధ తక్కువని చెప్పి మెల్లిగా తప్పించుకున్నారు.

సూర్నాణకి సుబ్బుగాడి మీద తెగజాలి వేసింది. పాపం వెర్రివెధవకి ఇరవై ఎనిమిది నిండినా ఆడ తోడు దొరకలేదు. తను ఏదో విధంగా ఈ వ్యవహారం సెటిల్ చేసి వాడినో ఇంటివాడు అయే ఛాన్సు కల్పించాలి.

* * *

గంట తరువాత సూర్నాణ వచ్చాడు — బుగ్గ చేత్తోపట్టుకుని. జానకి లెంపకాయ కొట్టిందిట.

"అబ్బా — నేనే వెళ్లుండాల్సిందిరా. ఈ మధుర లెంపకాయ నా సొంతం అయ్యుండేది" బాధపడిపోయేడు సుబ్బు.

* * *

నెల రోజులు గడిచాయి.

ఆడపిల్లల కొత్త చెప్పులూ రామ రామా మెత్తబడతాయిట.

ఈసారి జానకి సూర్నాణ చేతిలోని ఉత్తరాన్ని తనే అందుకుంది. ఇది పదహారో ఉత్తరం. అయిదు ఉత్తరాల వరకూ సూర్నాణకి లెంపకాయలు పడ్డాయి. ఆరు నించి పది ఉత్తరాలు సరాసరి చిరిగి బాయిలర్‌లో పడ్డాయి. అక్కడ్నించీ అన్ని ఉత్తరాలూ చదవబడ్డాయి.

"అతిప్రియమైన' జానకిగారికి — మీ మొదటి జవాబు జాబు నాలో ఉత్తుంగతరంగ

తురంగ తురగ నురగలు రేపింది. మీ అక్షరాలు — స్వచ్ఛ ముత్యాలకోవ పాలకోవా ఉండల మండలులు. మీరు ఆనతిచ్చిన విధంగా నేను ఇంగ్లీషులో ఉత్తరాలు రాయడం మానేశాను. మనదైన మన తెలుగువెలుగు ప్రతాపరుద్ర భద్ర....”

మూర్హ్నాణ చేతులు కట్టుకుని నిల్చున్నాడు. సీతామ్మవారి వద్ద ఆంజనేయ స్వామిలాగ.

“వాణగారూ! సుబ్బుగారికి ఉద్యోగం ఎవ్వరు ఇచ్చేరండీ?”

“ఎవరివ్వడమేమిటండీ? వాడు నాలాగే సెలెక్టయ్యేడు.” జానకి వించి ఉత్తరం వెళ్లింది.

“—అంతాబానే ఉందిగానీ ఆ ఆరడుగుల సమాసాలేమిటండీ? దేనితోనో మొదలు పెడుతున్నారు. ఎక్కడికో పోతున్నారు. ఇకనైన ఈ చాంతాడు వ్యాకరణ విశేషాలకి చుక్క పెట్టండి—జానకి.”

* * *

మరో నెలన్నర గడిచింది.

“—మీరు అన్నవిధంగా పక్క క్రాపింగు తీసేశాను. హైరోడ్డు పెట్టించేశాను. నల్లకళ్ళద్దాలు వేసవిలోనేగాని ఉత్తప్పుడు వాడకూడదనే నిర్ణయం తీసుకున్నాను. బాత్రూం తలుపులువేసుకుని మరీ...”

“అయిందా?” అసహనంగా అడిగేడు మూర్హ్నాణ. ఉత్తరం పూర్తిచేసి ఇచ్చేడు సుబ్బు.

* * *

ఇంకో నాలుగు నెలలు గడిచేయి. (కోప్పడకండి ముగింపు కొచ్చేస్తున్నాం).

సుబ్బురాం తాళం తీసి లోపలికొచ్చి సిగరెట్టు వెలిగించి టీ కోసం నీళ్ళు స్టవ్‌మీద పెట్టాడు. ఈ మధ్య చాలా బోర్‌గా ఉంటోంది. బదరీగాడు రావడానికి ఇంకా అరగంట పట్టవచ్చు. వీడిదో పద్ధతి. అప్పుడప్పుడు మూడీగా ఉంటాడు.

మూర్హ్నాణ కూడా మొదట్లో ఇలాగే ఉండేవాడు. రాత్రాను మాంఛి సరదాగా తయారయేడు. కానీ వెధవ బలె దెబ్బకొట్టేడు. హెల్పుచేస్తున్నట్టే చేసి జానకిని లేవదీసుకుని పోయేడు.

*



## క్యాన్సర్ కు గుడ్ బై

గర్భనిరోధక మాత్రలు వాడడంవల్ల స్త్రీలకు అనేక అనారోగ్యకర లక్షణాలు వస్తాయని కొందరు అపోహపడ్తూ ఉంటారు. అయితే ఈ మాత్రల్ని ఎక్కువకాలం వాడితే అంత మంచిదికాదు కానీ ... స్వల్పకాలం వాడితే ఎలాటి ఇబ్బందీ ఎదురవదు. అంతేకాదు! అమెరికన్ శాస్త్రవేత్తలు అంటున్నదాన్నిబట్టి కొన్ని నెలలపాటు ఈ గర్భనిరోధక మాత్రల్ని వాడితే 'యుటెరస్' కాన్సర్ రాదని తెలుస్తోంది. అంటే ఈ మాత్రలు వాడడంవల్ల రెండు ఉపయోగాలు లభిస్తాయన్నమాట! శుభం!

—జూపిటర్